**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.15.12.2018.**

**ఆటో, మోటారు సైకిల్ మరియు బ్యాటరీలు దొంగిలించిన నలుగురు నిందితుల అరెస్ట్**

***నిందితుల వద్ద నుండి రూ.1.35 లక్షల చోరీ సొత్తు స్వాధీనం***

పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి తాడిగడపుకు చెందిన ఆటోడ్రైవర్ (1) మారం నాగదుర్గారావు (20), తోపుడు బండిపై నూడిల్స్ వ్యాపారం నిర్వహించే తాడిగడపకు చెందిన (2) సుద్దపల్లి అఖిల్ (23), యనమలకుదురుకు చెందిన ఆటోడ్రైవర్ (3) షేక్ అజీజ్ (23) మరియు వరంగల్ జిల్లాకు చెందిన ఆటోడ్రైవర్ (4) దారావత్ శ్రీనివాస్ (20)లు స్నేహితులు. మారం నాగదుర్గారావు, షేక్ అజీజ్ మరియు దారావత్ శ్రీనివాస్‌లు మద్యం ఇతర చెడు వ్యసనాలకు అలవాటుపడిన నలుగురు నిందితులు వచ్చే ఆదాయం జల్సాలు చేయడానికి సరిపోకపోవడంతో దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నారు. ఈ క్రమంలో నలుగురు కలసి పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడి పార్కింగ్ చేసిన ఒక ఆటో, ఒక మోటారు సైకిల్ మరియు 8 ఆటో బ్యాటరీలను దొంగిలించడం జరిగింది.

ఈ విషయమై పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చోరీలకు పాల్పడిన నిందితులను గుర్తించి, నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు రూ. 1.35 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--